సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలి

- సంక్రాంతి పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు
- విజేతలకు బహుతుల ప్రదానం


నెహ్రూసెంటర్: ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు


కొత్తగూడ: ముగ్గులను పరిశీలిస్తున్న ఎంపీపీ విజయరూప్‌సింగ్


మహబూబాబాద్ రూరల్: బహుమతులు అందజేస్తున్న సర్పంచ్


మహబూబాబాద్ అర్బన్: బహుమతులు గెలుచుకున్న మహిళలు


నెహ్రూసెంటర్ బహుమతులను అందజేస్తున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్: సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ భూక్య ఉమా అన్నారు. ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. భూక్య ఉమా ముగ్గులను పరిశీలించారు. మొదటి బహుమతి రూ. 3,016 బోడ లావణ్య, రెండో బహుమతి రూ.2,016 గండి బిందు, తృతీయ రూ1,016 మామిండ్ల సౌజన్యలు గెలుచుకున్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పాలబిందెల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఆకుల శంభయ్య, గౌరవ అధ్యక్షుడు రవీంద్ర గుప్తా, కోశాధికారి తండా సదానందం, తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్: ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పార్టీ జిల్లా కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు. హర్షం సింధు (మొదటి బహుమతి రూ. 5,016), దొంతమల్ల స్రవంతి (రెండో బహుమతి రూ. 3,016), కోడి వెన్నెల (తృతీయ బహుమతి రూ.2016) గెలిపొందారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, రేషపల్లి నవీన్ పాల్గొన్నారు.

జంగిలిగొండలో..

మహబూబాబాద్ రూరల్: మన గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని జంగిలిగొండ గ్రామంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి సంస్థ ఏరియా మేనేజర్ శివకోటి రెడ్డి, రిటైల్ స్టోర్ మేనేజర్ నరేందర్, సర్పంచ్ పంజాల సాయిలు, తదితరులు బహుమతులు అందజేశారు.

కొత్తగూడ: సంప్రదాయాలను మరిచి పోవద్దని ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్ అన్నారు. మండల కేంద్రంలో జవహర్‌లాల్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు నిర్ణేతగా హాజరై మాట్లాడారు. అనంతరం మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి మైదం ప్రభ రూ.5వేలు, ద్వితీయ బహుమతి కీర్తిప్రియ రూ.4వేలు, తృతీయ మేరుగు శిల్ప రూ.3వేల నగదు, ప్రత్యేక బహుమతి రమ రూ.2వేలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుష్పలత, సర్పంచ్ రణధీర్, మంత్రి సీతక్క కోడలు కుసుమాంజలి, ఎంపీటీసీ హలావత్ సాలూకి పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్‌లు



బయ్యారం: మండలంలోని పలు పంచాయతీల సర్పంచులు శనివారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోలెబోయిన వెంకటేశ్వర్లు, సర్పంచులు రమేష్, లక్ష్మణ్‌రావు, భాస్కర్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక


అప్జల్ అజీజ్, అధ్యక్షుడు

డోర్నకల్: టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నామా వెంకటేశ్వర్లు, ఆడిట్ కమిటీ కన్వీనర్ వివేక్ శనివారం తెలిపారు. మండల శాఖ అధ్యక్షుడిగా ఎండి అప్జల్ అజీజ్, ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా వెంకటప్పయ్య, కోశాధికారిగా కాసు మారెడ్డి, ఉపాధ్యక్షులుగా డేవిడ్, అమీనా కార్యదర్శులుగా అమీన్, సీతారాములు, లక్ష్మీప్రసాద్, నాగరాజు, శాంతకుమారి ఎన్నికయ్యారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



డోర్నకల్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్‌ను సీఐ బి.ఉపేందర్‌రావు ఆవిష్కరించాడు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థిని మృతిపై విచారణ జరిపించాలి



నెహ్రూసెంటర్: వరంగల్‌లోని ఎస్ఆర్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దీప్తి రాథోడ్ మృతిపై విచారణ జరిపించాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ డిమాండ్ చేశాడు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ప్రజాసంఘాలు శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కుర్ర మహేష్, యాకయ్య, ఐలేష్, రమేష్, రఘువీర్‌రాథోడ్, మోతీలాల్‌నాయక్, శ్రీను పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ మృతి


పాడె మోస్తున్న దయాకర్‌రావు

తొర్రూరు రూరల్: మండలంలోని వెలికట్ట గ్రామ శివారు పెద్ద మంగ్యా తండాకు చెందిన, మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాటోతు బీకునాయక్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు. అంత్యక్రియల్లో మృతుడి పాడెను మోశాడు.

రైల్వే జంక్షన్ అభివృద్ధికి సహకరించండి



డోర్నకల్ : డోర్నకల్ రైల్వే జంక్షన్ అభివృద్ధికి ఉన్నతాధికారులు సహకరించాలని రైల్వే డీఆర్‌యూసీ సభ్యులు కోరారు. డోర్నకల్ రైల్వే జంక్షన్‌లో శనివారం దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ నాగ్యా పర్యటించారు. ఈ సందర్భంగా డీఆర్‌యూసీసీ మాజీ సభ్యులు మైనుపాషా, ఖాదర్ పీసీఓఎంను కలిసి వినతిపత్రాలు అందించారు. పుష్‌పుల్ రైలుతో పాటు బ్రాంచ్‌లైన్‌లో నడిచే ప్యాసింజర్ రైళ్లను వెంటనే పునరుద్ధరించాలని వారు కోరారు.

నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్య తీసుకోవాలి

మరిపెడ రూరల్: ప్రైవేట్ పాఠశాలల యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెద్దబోయిన వీరబాబు ఆరోపించాడు. ఫిర్యాదు మేరకు శనివారం మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు సంక్రాంతి పండుగ సెలవులను జనవరి 12 నుంచి 18 వరకు ప్రకటించినప్పటికీ, కొన్ని పాఠశాలలు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శివ, ప్రణయ్, వేణు, సాధిక్, అభినయ్, పృథ్వీ, లక్ష్మి, రాఖీ, సుధీర్, సాయి, మణికంఠ, సిద్ధు, రమేష్, రఫీ పాల్గొన్నారు.

టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఈరునాయక్



గార్ల: తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్ టీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడిగా మహబూబాబాద్ జిల్లా గార్ల మండలానికి చెందిన బానోత్ ఈరునాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మంలోని బంజారా భవన్‌లో శనివారం జరిగిన టీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. టీటీఎఫ్ గౌరవ అధ్యక్షుడిగా గార్ల మండలానికి చెందిన మాలోత్ శివ, వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈరునాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కానికి కృషి చేస్తానన్నారు.

వైభవంగా గోదారంగనాథుల కల్యాణం


కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు, భరత్ చందర్ రెడ్డి

మహబూబాబాద్ రూరల్: ధనుర్మాస వ్రత మహోత్సవ పూజా వేడుకల్లో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతాద్రి శ్రీ జగన్నాథ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో శనివారం గోదారంగానాథుల కల్యాణ మహోత్సవ వేడుకలను కనులపండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నూకల రామచంద్రారెడ్డిజ్యోతి దంపతులు, అర్చకులు చక్రధరాచార్యులు, శ్రవణకుమారాచార్యులు, ఎమ్మెల్యే మురళీనాయక్, ఉమా దంపతులు, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరతచందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నర్సింహారెడ్డిఅరుణమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిట్టకంటి రామిరెడ్డి, కౌన్సిలర్లు నాగలక్ష్మిశ్రీను, భూక్య శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రైలునుంచి పడి వ్యక్తికి గాయాలు

కేసముద్రం: వెళ్తున్న రైలు నుంచి గుర్తుతెలియని వ్యక్తి జారిపడి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఇంటికన్నె రైల్వే సేషన్ సమీపంలో శనివారం తెల్ల వారుజామున చోటుచేసుకుంది. సింహపురి ఎక్స్‌ప్రెస్ రైళ్లో ప్రయాణిస్తున్న ఓ గుర్తుతెలియని వ్యక్తి ఇంటికన్నె రైల్వేస్టేషన్ దాటాక ఫుట్‌డోర్ నుంచి ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. దీంతో అతడికి తీవ్రగాయాలై స్పృహ కోల్పోయాడు. కాగా రైల్వే సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు 108లో మానుకోట జిల్లా ఆస్పత్రికి తరలించారు.

రేపు ముగ్గుల పోటీలు

గార్ల: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఐద్వా ఆధ్వర్యంలో ఈనెల 15న గార్లలో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐద్వా మండల కార్యదర్శి అలువాల సత్యవతి శనివారం తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో అన్నివర్గాలకు అన్యాయం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి


క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి

తొర్రూరు: బీఆర్ఎస్ పాలనలో అన్నివర్గాలకు అన్యాయం జరిగిందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లను డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజలు నాయకుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని, ప్రజాపాలన, ఇతర కార్యక్రమాల ద్వారా తామే ప్రజల ఇంటి ముందుకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరిట దోచుకుని ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో కలిసి రావాలన్నారు. కార్యక్రమంలో వేవా జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నోజు విజయ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కొరివి సుధాకరాచారి, ప్రతినిధులు వెంకటాచారి, వీరభద్రాచారి, కృష్ణారావు, శ్రీనివాస్, సురేష్, శంకర్, విక్రమ్‌కుమార్ పాల్గొన్నారు.

రికార్డుల నిర్వహణ తప్పనిసరి


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

నెహ్రూసెంటర్: వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కేంద్రాన్ని వైద్యశాఖ అధికారులు శనివారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ.. పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీల నమోదు, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, 30 ఏళ్ల పైబడిన వారికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేసి ముందస్తుగా మందులను అందజేయాలన్నారు. సమీపంలోని పీహెచ్‌సీ, జిల్లా ఆస్పత్రికి పంపించాలని, రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.

ఆలయ వార్షికోత్సవ పూజలు


పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు

మరిపెడ రూరల్: గిరిజనుల ఆరాధ్యదైవమైన బంగారు మైసమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని మండలంలోని వెంకట్యతండా గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం మైసమ్మవారి మూల విగ్రహానికి పంచామృత అభిషేకం, విశేష పుష్పాలంకరణ, సామూహిక కుంకుమార్చన, మధ్యాహ్నం మూల మంత్రి హోమం, పూర్ణాహుతి తదితర పూజలు జరిపించారు.ఆదివారం మైసమ్మతల్లి అమ్మవారికి జంతుబలిచ్చి భక్తులు మొక్కలు తీర్చుకుంటారని కమిటీ చైర్మన్, సర్పంచ్ గుగులోతు సూర్యనాయక్ తెలిపారు. ఈ వార్షికోత్సవానికి మండలంలోని పలు గ్రామాలు, తండాల నుంచి గిరిజన ప్రజలు వేలాదిగా తరలివచ్చి బంగారు మైసమ్మతల్లిని దర్శించుకొని మొక్కులు తీర్చుకోనున్నట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు లోక్య, సూక్లో, వీరన్న, భద్రు, చంద్రు, అమృనాయక్, లింగాసార్, మంగు, రామ, మగ్యా పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: మోడల్ స్కూల్‌లో 2023–2024 విద్యా సంవత్సరాని ఆరో తరగతిలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాట్లు అనంతారం మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ డి.అమరావతి శనివారం తెలిపారు. ఏడు నుంచి పదో తరగతిలో ఖాళీ సీట్ల భర్తీకి విద్యార్థులు ఆన్‌లైన్ చేసుకోవచన్నారు. అర్హులైన వారు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. తెలంగాణమోడల్. సీజీజీలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు అనంతారం మోడల్ స్కూల్‌ను సంప్రదించాలన్నారు.

విద్యుత్ కోతలతో ఇబ్బందులు

డోర్నకల్: పండగ వేళ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో డోర్నకల్‌తోపాటు పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ ఉపకేంద్రాల్లో మరమ్మతులు, పలు ప్రాంతాల్లో తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు పనులు చేపట్టడంతో డోర్నకల్, తొడేళ్లగూడెం, గొల్లచర్ల విద్యుత్ ఉపకేంద్రాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

మోటార్ చోరీ

గార్ల: మండలంలోని మద్దివంచ గ్రామానికి చెందిన చిర్ర కృష్ణయ్య పొలంలో అమర్చిన ఆయిల్ ఇంజన్ మోటార్‌ను ఈనెల 8వ తేదీన గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. మోటార్ విలువ రూ.20వేలు ఉంటుందని బాధితుడు కృష్ణయ్య తెలిపాడు. శనివారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్ తెలిపారు.

నాలుగు రోజులుగా విద్యుత్ సరఫరా బంద్

గార్ల: 4 రోజల నుంచి గార్ల, కొత్తపేట విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో రైతులకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, సంబంధిత విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్‌లాల్ శనివారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. మిర్చితోటలు ఎండిపోతున్నాయని విద్యుత్ అధికారులకు ఫోన్లు చేసినా ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదని ఆయన పేర్కొన్నాడు. సరఫరా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

డోర్నకల్: మండలంలోని చిలుకోడు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం గ్రామస్థాయి వాలీబాల్ పోటీలను కాంగ్రెస్ మండల నాయకులు నూకల ఉపేందర్‌గౌడ్, రావణబోయిన రాజు పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సమ్మెట శ్రీను, అబ్బాస్, నాగన్న, శ్రీకాంత్, పూర్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలతో ప్రయోజనం

డోర్నకల్: ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్రం అమలు చేస్తున్న పథకాలతో పేదలకు మేలు జరుగుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు బాసాని నాగేశ్వర్‌రావు తెలిపాడు. స్థానిక పోస్టాఫీస్ ఆవరణలో శనివారం జరిగిన వికసిత భారత్ సంకల్పయాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రచారం నిర్వహించారు.

క్రీడలతో భవిష్యత్‌కు భరోసా



దంతాలపల్లి: క్రీడలు భవిష్యత్‌కు భరోసా ఇస్తాయని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వేణు మాధవరెడ్డి అన్నారు. యువ ఐక్యత ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను శనివారం ప్రారంభించాడు. కార్యక్రమంలో ప్రవీన్‌రెడ్డి పిటీ, కొమ్ముంవాసు, సోమారపు నెహ్రూ, దర్శనాల ఉమేష్, హర్షవర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

కేసముద్రం: మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన లచ్చమ్మ అనే వృద్ధురాలు ఇటీవల మృతి చెందింది. ఈమేరకు శనివారం సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ నాయకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ బాధిత కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేశాడు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు సామల నర్సయ్య, యాకాంబ్రం, ప్రభాకర్, యాదగిరి, ప్రశాంత్, మహేష్ పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

పెద్దవంగర: మండల కేంద్రానికి కూత వేటు దూరంలోని గంట్లకుంట గ్రామ శివారులో సోమవారం యేనే రామ నర్సింహస్వామి జాతర ప్రారంభం కానుంది. ఏటా సంక్రాంతి పండగ రోజు జాతర జరుగనుండడంతో చుట్టు ప్రక్కల జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. శనివారం సర్పంచ్ చింతల భాస్కర్ జాతర ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కారోబార్ వెంకట సోములు, జీపీ సిబ్బంది, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మృతి


శ్రీనివాసరెడ్డి (ఫైల్)

బయ్యారం: టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ముత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి(60) బ్రెయిన్ స్ట్రోక్‌తో శనివారం మృతి చెందాడు. ఆయన మృతికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సంతాపం వ్యక్తం చేశారు.

17న ఈజీఎస్ ప్రజావేదిక

కురవి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 17వ తేదీన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఈజీఎస్ ఏపీఎం యాకాంబ్రం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శబరిమలకు అయ్యప్పమాలధారులు

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లో అయ్యప్పస్వాములు 42రోజుల పాటు దీక్ష పూర్తి చేసి స్థానిక శివ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం గురుస్వామి గాంతివెంకటరెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి స్వాములకు ఇరుముడి ధరింప చేసిన అనంతరం శబరిమలకు వెళ్లారు. స్వాములకు సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణిరవీందర్‌రెడ్డి దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సురేందర్‌రెడ్డిని కలిసిన నాయకులు

డోర్నకల్: మాజీ ఎంపీ, సీనియర్ కాంగ్రెస్ నేత రామసహాయం సురేందర్‌రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాలా సుమేర్‌చంద్‌జైన్, నాయకులు మాదా శ్రీనివాస్ ఉన్నారు.

అక్షింతల పంపిణీ

డోర్నకల్/మరిపెడ రూరల్: అయోధ్య రాముడి అక్షింతలు, ఆహ్వాన పత్రికలను శనివారం ఊరేగించారు. గ్రామస్తులకు అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చేరెడ్డి సమ్మిరెడ్డితో పాటు భక్తులు పాల్గొన్నారు.

సంక్రాంతి సందడి..


గార్ల గంగిరెద్దులతో భిక్షాటన


మానుకోటలో ముగ్గు వేస్తున్న మహిళలు


తొర్రూరులో భోగి వేడుకలు..


తొర్రూరు: సకినాలు చేస్తున్న మహిళలు

గార్ల: సంక్రాంతి పండుగకు రైతుల పంటలు ఇళ్లకు చేరకుంటాయని భావించిన సంచార జాతులకు చెందిన రాజకోయ కులస్తులు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ విచిత్ర వేశాధారణ ధరించి డోలు కొట్టుకుంటూ భిక్షాటన చేస్తారు. రాజకోట కులస్తులు పండుగ పూట ఇళ్లముందుకు వచ్చి అమ్మగారు, అయ్యగారు అంటూ ఒక రోజు భోజన ఖర్చు కోసం నగదు సహాయం చేయాలని వేడుకుంటారు.

తొర్రూరు: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని డివిజన్ కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా మహిళలు పిండి వంటలు తయారు చేస్తున్నారు. బీరప్పనగర్‌లో ఉదయాన్నే మహిళలు ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేసి ఆడిపాడి సందడి చేశారు.

ఆళ్వార్లకు ప్రత్యేక పూజలు



మహబూబాబాద్ రూరల్: ధనుర్మాస వ్రత మహోత్సవ పూజా వేడుకలు, అధ్యయనోత్సవంలో భాగంగా జిల్లా కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి వారి దేవాలయంలో శనివారం ఆళ్వార్లకు ప్రత్యేక పూజలు జరిగాయి. వైష్ణవ సంప్రదాయానికి పునాదులైన ఆళ్వార్లకు అర్చకులు అధ్యయన ఉత్సవ పూజలు నిర్వహించారు. శ్రీ రుక్మిణిసత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారికి, శ్రీ గోదాదేవి అమ్మవారికి శాస్త్రోక్తంగా ద్రావిడ ప్రబంధ సేవాకాలం పూజలు జరిగాయి. గోదాదేవి అమ్మవారిని పెండ్లి కూతురుగా తయారుచేసి పట్టువస్త్రాలతో, ఆభరణాలతో, గజమాలతో అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై లక్ష్మీనారాయణచార్యులు, కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

పండుగ వేళ.. రద్దీగా రైల్వేస్టేషన్



మహబూబాబాద్ రూరల్: భోగి, సంక్రాంతి, కనుమ పండుగల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధులు, రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాలు వినియోగదారులు, ప్రయాణికులతో శనివారం రద్దీగా కనిపించాయి. పండుగల సందర్భంగా సెలవులు రావటంతో అందరు తమ స్వస్థలాలకు వెళ్లటానికి సిద్ధమవగా రైళ్లు, బస్సులు, ప్రైవేటు వాహనాలు జనంతో సందడిగా మారాయి.